




# కరపత్రం

SINCE 2014

శుక్రవారం ఏప్రిల్ 3, 2026 | సంపుటి : 2 | సంచిక : 172 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## అమరావతి చట్టబద్ధతకు థాంక్స్

» ప్రధాని మోడీని కలిసి లోకేశ్ కృతజ్ఞతలు

న్యూఢిల్లీ,ఏప్రిల్2 :
అమరావతికి చట్టబద్ధత బిల్లుకు బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుకు లోక్‌సభలో ఏకగ్రీవ ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. గురువారం బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టారు. హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో అమరావతికి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ ఆమోదించిన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఐదుకోట్ల మంది ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పూర్తి మెజార్టీతో లోక్‌సభలో ఆమోదం లభించడానికి కృషి చేసిన ప్రధాని మోదీకి లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం ఉదయం పార్లమెంట్ హాలులో మంత్రి లోకేశ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు నిలిపి అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధాని మోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన వెంటనే మంత్రి నారా లోకేశ్ ఆగమేఘాలపై ఢిల్లీ వెళ్లారు. కూటమి పార్టీ ఎంపీలను అభినందించారు. ఉదయం ప్రధానమంత్రి మోదీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి చూపిన నిబద్ధతను మంత్రి లోకేశ్ ప్రశంసించారు.

# రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

## 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా కార్యక్రమం

- 99 రోజుల కార్యాచరణను ప్రభుత్వం ప్రారంభం
- గ్రామసభల్లో సీఎం Revanth Reddy సందేశం చదివివినిపింపు
- ప్రభుత్వం 2 సంవత్సరాలు 3 నెలలు పూర్తి
- ఆర్థిక సవాళ్ల మధ్య సంక్షేమం ం అభివృద్ధిపై ఫోకస్
- "మేం పాలకులు కాదు, సేవకులు" అన్న సీఎం భావన
- ప్రజల అవసరాలే ప్రభుత్వ నిర్ణయాల కేంద్రం
- ఉపఎన్నికలు, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో విజయాలు
- పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యం
- అధికారులకు వేగవంతమైన ఫైల్ క్లియరెన్స్ ఆదేశాలు
- పారదర్శకత, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

**ముఖ్య పథకాలు:**

» మహాలక్ష్మి (ఉచిత బస్సు)
» 500 గ్యాస్ సిలిండర్
» 200 యూనిట్ల ఉచిత విద్యుత్
» ఆరోగ్యశ్రీ
» రేషన్ కార్డులు
» సన్నబియ్యం
» ఇందిరమ్మ ఇళ్లు
» అర్హులకు పథకాలు చేరేలా చర్యలు



హైదరాబాద్,ఏప్రిల్2
ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా రాష్ట్రమంతటా గ్రామ సభలు జరుగుతున్నాయి . సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సందేశం అందించారు. గ్రామ సభల్లో అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపిస్తారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యింది. ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ... సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోంది. మేం పాలకులం కాదు... సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నాం. ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నాం.ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో వరుస విజయాలతో ప్రజా పాలనకు మీ ఆమోదం, మద్ధతు ప్రకటించారు. మీరు ఇచ్చిన ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయి. ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు... ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది మా సంకల్పం. ఆ ఉద్దేశంతోనే 'ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక' పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం. మార్చి 6 నుండి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగాలి. ఊరు వాడ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలి. వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి. మహాలక్ష్మి... ఉచిత బస్సుసౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం జరగాలి. తెలంగాణ రైజింగ్ 2047' విజన్ తో ఆర్థికంగానే కాక, అన్నీ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నది మన సంకల్పం. ఈ సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. క్యూర్,ప్యూర్, రేర్‌గా రాష్ట్రాన్ని వర్గీకరించుకున్నాం. వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా మనం ఎదగాలి. 99 రోజుల కార్యాచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదు.. ఒక దీక్ష. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఒక్కటై... దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలి. ఇదే నా కల. ఆ కలను సాకారం చేయడంలో ప్రతి తెలంగాణ బిడ్డ భాగస్వామి కావాలి. మీ అందరి సహకారాన్ని కోరుకుంటూ మీ రేవంత్ రెడ్డి అన్న సందేశాన్ని విడుదల చేశారు.



## కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాతో ఎండగట్టాలి

పార్టీ శ్రేణులకు హరీష్ రావు పిలుపు

సంగారెడ్డి,ఏప్రిల్2 :
కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్

2 లో



## దోమ తెర, ఫాగింగ్ యంత్రంతో.. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వినూత్న నిరసన

హైదరాబాద్:
నగరంలో దోమల సమస్యకు వ్యతిరేకంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. దోమ తెర ధరించి, ఫాగింగ్ యంత్రంతో అసెంబ్లీ వద్దకు వచ్చారు.

## చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

◆ అయిన వారి కోసం..కార్మికుల పొట్ట కొడతారా?
◆ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కవిత



2లో..

హైదరాబాద్,ఏప్రిల్2 :
కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సిన వారికి మేలు చేసేందుకే కార్మికులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిందని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు.

## కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ



2లో..

- కెసిఆర్ ఇష్టానుసారం కాళేశ్వరం నిర్మాణం
- ఎటిఎంలా ప్రాజెక్ట్ను వాడుకున్న కెసిఆర్
- ఐదు మండలాలపై ఆనాడు నోరు మెదపని కెసిఆర్
- అవినీతిపై కెసిఆర్‌ను జైలుకు పంపుతామన్న కాంగ్రెస్
- రాజ్యసభలో సురేశ్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,ఏప్రిల్2 :
రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాలేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందన్నారు. కాలేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగాయన్నారు. కాలేశ్వరం వల్ల ఉగయోగం లేదని నివేదికలు చెప్పాయని తెలిపారు. కాళేశ్వరం ప్రజల డబ్బుతో కట్టారా? లేక కేసీఆర్ సొంత డబ్బుతో కట్టారా అంటూ ప్రశ్నించారు. రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాళేశ్వరం నిర్మించారని కేంద్ర మంత్రి తెలిపారు. భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని... అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. ఎన్నికల ముందు కాలేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని..



## కుళ్లిపోయిన వెయ్యి కిలోల మాంసం సీజ్

హైదరాబాద్:
కుళ్లిపోయిన మేకలు, గొర్రెల మాంసం విక్రయ గోడౌన్‌పై పోలీసులు దాడులు చేశారు. సుమారు వెయ్యి కిలోల మాంసం విడిభాగాలను స్వాదీనం చేసుకున్నారు. ఈ ఘటన మంగళ్‌హాట్‌లో చోటుచేసుకుంది.

2 లో

## కల్తీ రాయుళ్లకు సీపీ సజ్జనార్ వార్నింగ్



2లో..

హైదరాబాద్:
నగరంలో ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి, స్వలాభం కోసం కల్తీకి పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. కల్తీ అనేది కేవలం వ్యాపారం కాదని, అది సమాజంపై జరుగుతున్న దాడి అని ఆయన అన్నారు.గురువారం బషీర్‌బాగ్‌లోని పాత పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో 'హెచ్-ఫాస్ట్' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుడ్ బిజినెస్ ఆపరేటర్ల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

## భూభారతి పోర్టల్ ఆవిష్కరణ

– అక్రమాలకు ఇక చెక్ : పొంగులేటి



రంగారెడ్డి,ఏప్రిల్2
రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసి చూపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. భూ క్రయవిక్రయాల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రూపొందించిన 'సమీకృత భూభారతి' పోర్టల్‌ను రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం విఠాయిపల్లిలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా ప్రభుత్వమిది అని అన్నారు. ఈ నెలాఖరులో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు.

## మోదీ సంకల్పం సాకారానికి వికసిత్ ఆంధ్ర నిర్మాణం ఆవశ్యకం: లక్ష్మణ్



2లో..

దిల్లీ:
రాజధాని కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని భాజపా రాజ్యసభ ఎంపీ కె.లక్ష్మణ్ అన్నారు. భవ్య రాజధాని సాకారం కోసం ఏపీ ప్రజలు కలలు కన్నారని చెప్పారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ సంకల్పం సాకారమయ్యేందుకు వికసిత్ ఆంధ్ర నిర్మాణం ఆవశ్యకమని తెలిపారు. అమరావతి చట్టబద్ధత బిల్లుపై రాజ్యసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం వికసిత్ రాజధాని అవసరముందని అన్నారు.

## కుళ్లిపోయిన వెయ్యి కిలోల మాంసం సీజ్

మొదటిపేజీ తరువాయి

ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్‌హాట్ కిస్తీ చమాన్ ప్రాంతంలో అఫ్రోజ్ అనే వ్యక్తి ఎ టు జెడ్ గోదాం నిర్వహిస్తున్నాడు. నగరంలోని పలు హోటళ్లకు, రెస్టారెంట్లకు, ఫంక్షన్ హాళ్లలో జరిగే శుభ కార్యాలకు మాంసాన్ని సరఫరా చేస్తున్నాడు. మహారాష్ట్ర, హరియాణా, ఉత్తర ప్రదేశ్, ఢిల్లీతో పాటు పలు రాష్ట్రాల నుంచి అఫ్రోజ్ నాణ్యత లేని మాంసాన్ని విడిభాగాలను తక్కువ ధరకు దిగుమతి చేసుకుంటున్నాడు.

బుధవారం మంగళ్‌హాట్ పోలీసులతో పాటు టాస్ కఫోర్స్ హెచ్ ఫాస్ట్ బృందం, వెటర్నరి అధికారులతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ గోడౌన్‌లో కుళ్లిపోయిన, అపరిశుభ్రమైన, దుర్వాసనతో కూడిన దాదాపు వెయ్యి కిలోల మేకలు, గొర్రెల మాంసం విడిభాగాలను స్వాధీనం చేసుకుని నిందితుడు అఫ్రోజ్‌తో పాటు మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 20 రోజుల క్రితం ఇదే గోడౌన్‌పై దాడులు చేసి కుళ్లిన మాంసాన్ని, విడిభాగాలను స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేశారు. అయినా అతనిలో మార్పు రాలేదు. తిరిగి కుళ్లి పోయిన మాంసంతో విక్రయాలు చేస్తుండడంతో పోలీసులు మరోసారి దాడి చేసి అతడిని అరెస్టు చేశారు.

### పట్టుకున్నారు.. గోప్యంగా ఉంచారు..

ఉప్పల్: గడువు ముగిసిన పదార్థాలతో తిను బండారాలను తయారు చేస్తున్న పలు సంస్థలపై హెచ్--ఫాస్ట్ అధికారులు బుధవారం దాడులు చేసిన ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచి?చంది. రామంతాపూర్ బాలకృష్ణానగర్‌లో శ్రీనివాస్ అనే వ్యక్తి గడువు ముగిసిన పదార్థాలతో తిను బండారాలను తయారు చేసి వాటిపై శ్రీనివాస్ స్వగృహ ఫుడ్స్ పేరిట లేబుల్స్ అతికించిన ప్యాకెట్లను రిటేల్ షాపుల్లో విక్రయిస్తున్నాడు. ఫుడ్ సేఫ్టీ అధికారులు గత నెల 30న దాడి చేసి 20 బ్యాగుల మైదా, 20 టిన్నుల ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. రామంతాపూర్ సాయికృష్ణానగర్‌లో నాయుడు ఫుడ్స్ కంపెనీ పేరిట నిర్వహిస్తున్న తిను బండారాల సంస్థపైనా దాడి చేసిన అధికారులు.. షేక్ మహబూబ్‌ను అదుపులోకి తీసుకున్నారు. కాగా ఈ విషయాన్ని అధికారులు గోప్యంగా ఉంచడం గమనార్హం.

## కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాతో ఎండగట్టాలి

మొదటిపేజీ తరువాయి

ఎండీ ఆరిఫ్ తో పాటు మరో 25 మంది సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరార. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..ప్రస్తుత రాజకీయాల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలంటే సోషల్ మీడియాలో అత్యంత చురుకుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడంలో సోషల్ మీడియానే నేడు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర యువతను తీవ్రంగా దగా చేసింది. ఎన్నికలకు ముందు అమలుకాని హామీలిచ్చి గ్దదెనెక్కి, అధికారంలోకి వచ్చాక నిలువునా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ లేదు, కొత్తగా ఉద్యోగాల కల్పన లేదు. వారు చెప్పిన రెండు లక్షల ఉద్యోగాల హామీ పూర్తిగా బోగస్ అని తేలిపోయింది. యువతతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందని మండిపడ్డారు. అవ్వాతాతలకు పెన్షన్లు పెంచకుండా, కోటి మంది మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వకుండా, రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేసింది. ఈ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మీలాంటి యువత ముందుకొచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలి. కాంగ్రెస్ చేస్తున్న ప్రతి

మోసాన్ని సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజలందరికీ తెలిసేలా చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు పార్టీ ఇన్‌ఛార్జి ఆదర్శ్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

మొదటిపేజీ తరువాయి

మాజీ సీఎంపై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు. ఈ క్రమంలో కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెళ్లారని కిషన్‌రెడ్డి అన్నారు.

## దోమ తెర, ఫాగింగ్ యంత్రంతో.. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వినూత్న నిరసన

మొదటిపేజీ తరువాయి

అనుమతి లేదని ఎమ్మెల్యేను మార్షల్స్ అడ్డుకున్నారు. ఆయన వద్ద నుంచి దోమ తెర లాక్కునేందుకు యత్నించారు. దీంతో మార్షల్స్‌పై సుధీర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరగని సమయంలో కొత్త నిబంధనలు ఎక్కడివని ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ దోమల తీవ్రతకు ప్రజలు హైదరాబాద్ నుంచి పారిపోతున్నారని వ్యాఖ్యానించారు. దీనివల్ల నగరం బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని చెప్పారు. దోమల బెడద నుంచి ప్రజలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కల్తీ రాయుళ్లకు సీపీ సజ్జనార్ వార్నింగ్

మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశానికి మాంసం, పాలు, బేకరీ ఉత్పత్తులు, అల్లం వెల్లుల్లి పేస్ట్, టీ పొడి తదితర విభాగాలకు చెందిన సుమారు 200 మంది వ్యాపార ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, గత నెల రోజుల వ్యవధిలోనే నగరవ్యాప్తంగా 92 కేసులు నమోదు చేసి, సుమారు 62 టన్నుల కల్తీ ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నామని, ఈ అక్రమాలకు పాల్పడుతున్న 98 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. ఆహార పదార్థాల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యాపారులు వ్యవహరించాలని హితవు పలికారు. కల్తీ రహిత తెలంగాణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.హైదరాబాద్ కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖ్యాతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి వ్యాపారిపై ఉందని అన్నారు. ప్రతి ఫుడ్ బిజినెస్ ఆపరేటర్ తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ (FSSAI) లైసెన్స్ కలిగి ఉండాలని, ఎక్కడైనా కల్తీ జరుగుతున్నట్లు సమాచారం ఉంటే తక్షణమే పోలీసులకు తెలపాలని కోరారు.నిజాయితీగా వ్యాపారం నిర్వహించే వారికి పోలీసు శాఖ, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఆరోగ్యవంతమైన హైదరాబాద్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. వ్యాపార ప్రతినిధులు క్షేత్రస్థాయిలో తాము ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను సీపీ దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పోలీసుల చొరవను వ్యాపారులు అభినందిస్తూ, కల్తీని అరికట్టడంలో తమ వంతు సహకారాన్ని అందిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు డీసీపీ ఏ. శ్రీనివాసరావు, వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంకట్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణ కుట్రల నుంచి బటయపడని స్టీల్ ప్లాంట్

## నగరంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నిరసన

ప్రభుత్వ రంగంలోని, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కపట ప్రేమ చూపిస్తున్నాయని, ప్రైవేట్ రంగం పట్ల ప్రేమ చూపిస్తూ, ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని విశాఖ ఉక్కు పరిరక్షణ కార్మిక,ప్రజా సంఘాల జెఏసి చైర్మన్ ఎం.జగ్గునాయుడు, ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు డి. ఆదినారాయణ, ఐఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షులు మంత్రి రాజశేఖర్ ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలంటూ, జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద దీక్ష శిబిరం ఏర్పాటు చేసి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జెఏసి ఆధ్వర్యంలో విశాఖ నగరంలో కార్మిక ప్రజా సంఘాలు వందలాది మందితో ర్యాలీ నిర్వహించారు. డిఆర్ఎం కార్యాలయం నుండి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలోని విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు లేవన్నారు. జి ఎస్ టి రాయితీలు లేవన్నారు. వాటర్ రాయితీ లేదన్నారు. స్టీల్ ప్లాంట్ లో తొమ్మిది వేల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, స్టీల్ ప్లాంట్ పై సుమారు రెండు లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. అనేక దశాబ్దాల పాటు లాభాలలో నడిచిన స్టీల్‌ను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఐదేళ్ల

క్రితం నిర్ణయించిందన్నారు. కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, విశాఖ నగరంలోనూ, రాష్ట్రంలోనూ, కార్మికులు ప్రజలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నారని చెప్పారు. ఇదే సందర్భంలో అనకాపల్లి జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఆర్ సి ఎల్ మెటల్ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రా మెటీరియల్ గ్యారెంటీ ఇచ్చాయన్నారు. ల్యాండ్ రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ చెల్లించిన అవసరం లేదన్నారు. 10 సంవత్సరాల వరకు వాటర్ పై పన్ను లేదన్నారు. 15 సంవత్సరాల పాటు పూర్తి రాయితీ ఎలక్ట్రిసిటీ కల్పిస్తున్నారు. 2.9 కిలోమీటర్ల వరకు క్యాపిటల్ పోర్టు నిర్మాణానికి అనుమతి ఇచ్చారన్నారు. ప్రైవేటు మిట్టల్ పై ఉన్న ప్రేమ, ప్రభుత్వ రంగం విశాఖ స్టీల్ ప్లాంట్ పై ఎందుకు లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఖరి మార్చుకొని, విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐఫ్ టియు జాతీయ అధ్యక్షుడు ఎన్. కనకరావు, సిపిఎం మాజీ ఫ్లోర్ లీడర్ బి.గంగా రావు, సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్, అధ్యక్షులు కె.ఎం శ్రీనివాస్,ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జె అచ్యుత్ రావు, రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ,స్టీల్ ఎ÷-లాంట్ సిఐటియు యూనియన్ నాయకులు అయోధ్య రామ్,ఎన్.రామస్వామి,ఐఎన్ టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నాగభూషణం,ఐఎఫ్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు,వైఎస్ఆర్ టియుసి యూనియన్ నాయకులు, మాజీ కార్పొరేటర్ పి.వి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి ఆమోదముద్ర రాజ్యసభలోనూ ఏకగ్రీవం

**- బిల్లును రాష్ట్రపతికి పంపనున్న కేంద్రం**
**- రాష్ట్రపతి సంతకంతో గెజిట్ విడుదల**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ అమరావతి బిల్లుకు ఉభయ సభలు ఏకగ్రీవ ఆమోదం తెలిపాయి. అనంతరం ఈ బిల్లును కేంద్రం.. రాష్ట్రపతికి పంపనుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలకానుంది. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి అమల్లోకి రానుంది. ఈ బిల్లు రాజ్యసభలో గురువారం ఆమోదం పొందడంతో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజ్యసభ చైర్మన్ సి.పి.రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తంగా ఎపి రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. 'ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు'కు రాజ్యసభ ఆమోదం తెలిపింది. మూజువాణి ఓటుతో ఈ బిల్లు ఆమోదం పొందగా, ఇప్పటికే లోక్‌సభలోనూ ఈ బిల్లుకు ఆమోదం లభించిన విషయం తెలిసిందే. దీంతో పార్లమెంట్ ఉభయసభల ఆమోదం పొందిన ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదానికి పంపబడనుంది. రాష్ట్రపతి సంతకం అనంతరం అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అధికారికంగా చట్టబద్ధత పొందనుంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్నారు.ముఖ్యంగా రాజధాని విషయంలో ఉన్న అనిశ్చితి తొలగిపోవడం పట్ల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది.రాజ్యసభలో ఈ బిల్లుపై జరిగిన చర్చ అనంతరం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సమాధానం ఇచ్చారు. ఏపీ రాజధాని అంశంపై ఉన్న అస్పష్టత పూర్తిగా తొలగిపోయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభాభినందనలు తెలిపారు. ఇక, రాజ్యసభ విజిటర్స్ గ్యాలరీలో ఈ చర్చను వీక్షించిన ఏపీ మంత్రి నారా లోకేష్, ఇతర ఎంపీలు బిల్లు ఆమోదం పొందిన వెంటనే ఆనందాన్ని పంచుకున్నారు. 'జై అమరావతి' నినాదాలతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని కౌగిలించుకుని, బిల్లు పై ఆయన చక్కగా మాట్లాడారని అభినందించారు. మొత్తంగా, అమరావతి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ, రాజ్యసభలు ఏకగ్రీవంగా ఆమోదించడం రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపనుంది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, టీఎంసీ, ఆప్, బీజేడీ, ఆర్జేడీ, బీఆర్ఎస్, జేడీ(యూ), శివసేన మద్దతు ఇచ్చాయి. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతపై జరిగిన చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. 17 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అయితే రాజ్యసభలో సైతం ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించింది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. అలాగే బుధవారం లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగింది. ఈ చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. ఇక ఇటీవల ఏపీ అసెంబ్లీలో 11 గంటల 11 నిమిషాలకు ఈ బిల్లును ప్రభుత్వం పెట్టిన సంగతి తెలిసిందే. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంతో కూటమిలోని పార్టీల ఎంపీలకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్వయంగా కలిసి మంత్రి నారా లోకేశ్‌తోపాటు కూటమి ఎంపీలు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొందడంతో రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు.పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లు పాస్ కావడంతో రాజధాని అమరావతిలో సంబరాలు మిన్నంటాయి. మోకాళ్ళపై నిలబడి పార్లమెంటులో ఈ బిల్లుకు మద్దతిచ్చిన పార్టీలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు రాజధాని ప్రాంత రైతులు పాలాభిషేకం చేశారు. దాంతో ఆ ప్రాంతంలోని ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం చేసిన రాజధాని అమరావతి బిల్లును ఇటీవల కేంద్రానికి పంపారు. ఈ బిల్లు బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందడంతో.. రాజ్యసభకు పంపారు. ఈ బిల్లుపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. అనంతరం ఈ బిల్లు ఆమోదం పొందింది. ఉభయ సభలు ఆమోదం పొందడంతో.. ఈ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం కోసం రాష్ట్రపతి భవన్‌కు పంపనున్నారు.

## జగన్ వ్యాఖ్యలపై జనం నవ్వుకుంటున్నారు రాష్ట్రాలకు రాజధాని ఉండదనడం మూర్ఖత్వమే

**- రాజ్యసభలో జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ లక్ష్మణ్**

రాజధాని అమరావతి విషయంలో వైసీపీ తీరును ముఖ్యంగా జగన్ వ్యాఖ్యలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రాలకు రాజధాని గురించి చట్టంలో ఉందా? అని ఆ పార్టీ అధినేత జగన్ ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. తాజాగా 'మావిగన్' అనే పేరు తీసుకొచ్చారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. దాంతో పిల్ల కాంగ్రెస్ పిల్ల చేష్టలకు ప్రపంచం నివ్వెర

పోయిందని ఎద్దేవా చేశారు. పిల్ల చేష్టలతో రాజధాని అంశంలో వైసీపీ మూడుముక్కలాట ఆడిందని మండిపడ్డారు. ఎన్నికల్లో పిల్ల కాంగ్రెస్, తల్లి కాంగ్రెస్‌ను ప్రజలు మట్టి కరిపించారని గుర్తు చేశారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదంపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కె.లక్ష్మణ్ మాట్లాడారు. దేశ భాషలందు తెలుగులెస్స అంటూ ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించారు.

అమరావతి కోసం సుదీర్ఘ పోరాటం చేసిన రైతులకు నమస్కారాలు తెలిపారు. తెలుగు జాతి చరిత్ర అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష చేసి.. ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. రాజధాని కోసం 29 వేల మందికిపైగా రైతులు తమ భూములు ఇచ్చారని పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణను గతంలో కొంతమంది ప్రముఖులు విలీనం చేశారని ఎంపీ కె.లక్ష్మణ్ గుర్తు చేశారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను గత ప్రభుత్వాలు నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ప్రభుత్వాన్ని నిలదీసినందుకు ప్రజలను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. చొక్కాలు మార్చినట్లుగా సీఎంలను కాంగ్రెస్ పార్టీ మార్చిందని చెప్పారు. తెలుగు ప్రజల కోసం ఎన్టీఆర్ పార్టీ స్థాపించారన్నారు. కాంగ్రెస్ విధానాలపై ఎన్టీఆర్ పోరాటం చేశారని గుర్తు చేశారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఎన్టీఆర్ కృషి చేశారని ఎంపీ కె.లక్ష్మణ్ తెలిపారు. బీసీలు, అట్టడుగు వర్గాలకు అవకాశాలు కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చడంలో చంద్రబాబు పాత్ర మరువలేనిదన్నారు. విభజన తర్వాత అమరావతి కోసం చంద్రబాబు సంకల్పం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. రాజధాని ఏర్పాటు సందర్భంగా పార్లమెంట్ నుంచి మట్టి, పవిత్ర జలాలను అమరావతికి ప్రధాని మోదీ తెచ్చారన్నారు. ఏపీకి అండగా ఉంటామని భరోసా ఇస్తూ అమరావతికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారని తెలిపారు. అమరావతికి చట్టబద్ధత బిల్లు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. రాజధానిని ఎవరూ మార్చకుండా పార్లమెంట్‌లో చట్టం తెస్తున్నారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వివరించారు.

## పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ పూర్తి

పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి కావడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. పోలవరం నిర్మాణంలో మరో కీలక ఘట్టం పూర్తయ్యిందని అన్నారు. డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని తక్కువ సమయంలోనే పూర్తి చేయడాన్ని ప్రశంసించారు. ఈ మేరకు ఇరిగేషన్ శాఖ, ఇంజనీర్లకు అభినందనలు తెలిపారు. 2027 పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో నేడు మరో కీలక ఘట్టం పూర్తయ్యింది. ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన 1,372 మీటర్ల పొడవైన 'డయాఫ్రం వాల్' నిర్మాణాన్ని తక్కువ సమయంలో పూర్తి చేసిన ఇరిగేషన్ శాఖ అధికారులకు, ఇంజనీర్లకు అభినందనలు. దీనికి సహకరించిన కేంద్ర సంస్థలు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రతినిధులకు ధన్యవాదాలు.

## చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

మొదటిపేజీ తరువాయి

స్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కల్వకుంట్ల కవిత.

## మోదీ సంకల్పం సాకారానికి వికసిత్ ఆంధ్ర నిర్మాణం ఆవశ్యకం: లక్ష్మణ్

మొదటిపేజీ తరువాయి

"రాజధాని కోసం సుదీర్ఘంగా పోరాడిన మహిళలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. అమరావతి బిల్లు ఆమోదం కోసం దేశం మొత్తం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. తెలుగు వారి కోసం ఆంధ్రరాష్ట్రం రావాలని పొట్టి శ్రీరాములు పోరాడారు. 58 రోజులు నిరాహార దీక్ష చేసినా, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించలేదు. ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. ఆయన మరణానంతరం ప్రభుత్వం స్పందించి ఆంధ్ర రాష్ట్రం ఇచ్చింది.దూరదృష్టి గల నాయకుడిగా ఆనాడు హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు కృషి చేశారు. అమరావతి రాజధాని సంకల్పం తీసుకొని ముందుకెళ్లారు. ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. రెండు రాష్ట్రాల అభివృద్ధికి ఎన్డీయే కట్టుబడి ఉందని ప్రకటించారు. కానీ, జగన్.. మూడు ముక్కలాట ఆడి రైతులు, మహిళలను ఇబ్బందులకు గురి చేశారు" అని లక్ష్మణ్ అన్నారు.

## పోలవరం పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల

**- ప్రాజెక్ట్ డయాఫ్రం వాల్ పూర్తి అయినట్లు ప్రకటన**

ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తయిందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2027 కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే లక్ష్యంతో డయాఫ్రం వాల్ పూర్తయి మెయిన్ డ్యామ్ పనులు జరుగు తున్నాయన్నారు. గురువారం పోలవరం ప్రాజెక్టు వద్ద పూర్తయిన డయాఫ్రం వాల్ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. 1,372 మీటర్ల పొడవైన డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని 440 రోజుల్లో పూర్తి చేశామన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో 18 నెలలు శ్రమించి నిర్మించిన డయాఫ్రం వాల్‌ను గత జగన్ ప్రభుత్వం విధ్వంసం చేసిందని గుర్తు చేశారు. జగన్ విధ్వంసానికి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి అదనంగా మరో రూ.1000 కోట్లు ఖర్చు అయిందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2025 జనవరి 18వ తేదీన ఈ డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు ప్రారంభించి.. ఈ రోజు పూర్తి చేశామని వివరించారు. 2020 ఆగస్టులో వచ్చిన వరదలకు డయాఫ్రం వాల్ దెబ్బతింటే, 2021 జూన్, అదే ఏడాది డిసెంబర్, 2022 జూన్‌లో దీనిని పూర్తి చేస్తామని వైఎస్ జగన్ అసెంబ్లీలో చేసిన ప్రకటనలను ఈ సందర్భంగా మంత్రి ప్రస్తావించారు. ప్రాజెక్టుకు డయాఫ్రం వాల్ ఉందో లేదో తెలియని స్థితిలో నాటి ముఖ్యమంత్రి జగన్ ఉన్నారని వ్యంగ్యంగా అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విధ్వంసమైన పోలవరం ప్రాజెక్టు పనులను సీఎం చంద్రబాబు గాడిలో పెట్టారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.


# హుజురాబాద్ పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా డంపింగ్ యార్డ్‌ను తక్షణం రద్దు చేయవలసిందిగా

- **సీఎం రేవంత్ రెడ్డి ని కోరిన తిప్పారపు సంపత్ టి పి సి సి ఎస్సి అట్రాసిటీస్ స్టేట్ ఇంచార్జ్**

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 2**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర టిపిసిసి ఎస్సీ అట్రాసిట్ ఇన్చార్జి తిప్పారపు సంపత్ మాట్లాడుతూ హుజురాబాద్ ప్రాంత ప్రజల పక్షాన తమ దృష్టికి తీసుకురావలసిన అత్యవసర అంశం ఏమనగా---హుజురాబాద్ పట్టణానికి ఆనుకుని ఉన్న సిర్సపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని పూర్తిగా విస్మరించి డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు భూములను కేటాయించడం జరిగింది.

సర్వే నెంబర్ 496లో 23 ఎకరాలు 20 గుంటలు, సర్వే నెంబర్ 270లో 1 ఎకరం 20 గుంటలు కలిపి మొత్తం 25 ఎకరాల విస్తీర్ణంలో ఈ డంపింగ్ యార్డ్ ఎనర్జీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం



కరీంనగర్, వరంగల్ సహా పలు మున్సిపాలిటీల చెత్త మరియు ప్రమాదకర వ్యర్థాలను ఇక్కడికి తరలించి పారవేస్తున్నారు.

ఈ ప్రాంతం చుట్టూ దాదాపు 50 వేలకుపైగా ప్రజలు నివసిస్తూ ఉండగా, ఈ వ్యర్థాలను కాల్చడం ద్వారా వెలువడే విష వాయువులు వాతావరణాన్ని తీవ్రంగా కాలుష్యం చేస్తూ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. శ్వాసకోశ సమస్యలు, చర్మవ్యాధులు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు పెరిగే ప్రమాదం తీవ్రంగా ఉంది. భవిష్యత్తులో ఈ ప్రాంతం పూర్తిగా ఆరోగ్య సంక్షోభానికి గురయ్యే ప్రమాదం కనిపిస్తోంది.

ఇప్పటికే డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో గత పది రోజులుగా నిరాహార దీక్షలు కొనసాగుతుండగా, ప్రతిరోజూ వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. ఇది ప్రజల ఆవేదనకు నిదర్శనం.

అందువల్ల, ప్రజల ఆరోగ్యాన్ని, జీవన ప్రమాణాలను, ప్రజాస్వామ్య అభిప్రాయాన్ని గౌరవిస్తూ, ఈ డంపింగ్ యార్డ్‌ను తక్షణమే రద్దు చేసి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయవలసిందిగా మనవి చేసుకుంటున్నాము.

# గోల్కొండ కోటను ఏలిన మొట్టమొదటి తెలుగు బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

-ఘనంగా 316వ,వర్ధంతి వేడుకలు
-సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తి, బహుజనులందరికీ ఆదర్శనీయం
-సామాన్యుడు కూడా రాజు కావచ్చు రాజ్యాన్ని ఏలొచ్చని నిరూపించిన గొప్ప వ్యక్తి
-సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య
-జయంతి వర్ధంతి నాడు దండేసి దండం పెడితే సరిపోదు ఆశన్న గౌడ్
-పాపన్న అడుగుజాడల్లో నడవడమే వారికిచ్చే నిజమైన నివాళి రమేష్ గౌడ్

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం సర్దార్ సర్వాయి పాపన్న 316 వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న పాపన్న గౌడ్ విగ్రహం, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లా అడిషనల్ కలెక్టర్ పాండు బీసీ వెల్ఫేర్ అధికారి, జగదీష్, డీఎస్పీ సత్తి గౌడ్, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ వనిత సంతోష్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశం గౌడ్ ఉపాధ్యక్షులు సంగమేష్ గౌడ్ , బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్, కులవ్యక్షత వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, యువజన సంఘాల నాయకులు వేణు రజక సంఘం జిల్లా అధ్యక్షులు నాగేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ యాదవ్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టి, మొగల్ పాలకుల





పన్నులకు వ్యతిరేకంగా సబండ వర్గాలను ఐక్యం చేసిపోరాడి బహుజన రాజ్యాన్ని స్థాపించి గోల్కొండ కోటను ఏలిన మొట్టమొదటి తెలుగు బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. సామాన్యుడు కూడా రాజు కావచ్చు రాజ్యాన్ని ఏలొచ్చు అనేదాన్ని నిరూపణ చేసినటువంటి గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వారు అట్టడుగు వర్గాల ప్రజల క్షేమం కోసం దోపిడీకి వ్యతిరేకంగా అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప పోరాటయోధుడని నేటితరం యువత బహుజనులంతా ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమె అన్నారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ . కొంతమంది నాయకులకు పాపన్న గౌడ్ జయంతి వర్ధంతి వస్తే మాత్రం గుర్తుకు వచ్చి దండలేసి దండం పెడుతున్నారు అని దండేసి దండం పెడితే సరిపోదు పాపన్నని యాది చేసుకోవడమే కాదు వారి అడుగుజాడల్లో నడవడమే వారికిచ్చే నిజమైన నివాళి. అని అన్నారు ,పాపన్న జీవిత విశేషాలు, వారి గొప్పతనం చెప్పుకుంటూ పోతే సరిపోదు. కష్టజీవుల రాజ్యం కోసం పోరాడాలి. మన రాజ్యాంగంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో సమానత్వం సాధించాలని చెప్పుకున్నప్పటికీ 79 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఆర్థిక అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి. పేదరికం మరింత పెరుగుతుంది. ధనవంతులు మరింత ధనవంతులవుతున్నారు. కుల పీడన, అసమానతలు పట్టిపీడిస్తున్నాయి. అగ్రకుల దూరహంకారాలు రోజు రోజుకు పెచ్చు మీరుతున్నాయి. తక్కువ కులం అని చిన్న చూపు చూడడం, గుడిలోకి రానీయకపోవడం నేటికీ కొనసాగు తున్నాయి. ఇక రాజకీయ రంగంలో కోటీశ్వరులదే పైచేయి. మామూలు వాళ్లు ఎన్నికలలో పోటీ చేసే పరిస్థితి లేదు. ఇలాంటి స్థితిలో అంబేద్కర్ రాజ్యాంగం లో మనకు కల్పించిన హక్కుల కోసం పోరాడాలి. కూలీలు, రైతులు, శ్రామికుల తరపున నిలబడాలి కలబడాలి. శ్రామిక రాజ్యం స్థాపన కోసం, సామ్యవాద సాధన లక్ష్యంగా అడుగులు వేయాలి. అదే సర్వాయి పాపన్నకు నిజమైన నివాళి. వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు. మాజీ జెడ్పిటిసి మనోహర్ గౌడ్, మల్లా గౌడ్, రాములు గౌడ్, హనుమంత్ గౌడ్, స్వామి గౌడ్. ప్రతాప్ గౌడ్, వెంకటేశం గౌడ్, యాద గౌడ్, రామా గౌడ్. శ్రీనివాస్ గౌడ్. కృష్ణ గౌడ్. వినయ్ గౌడ్. దుర్గా గౌడ్. నరసింహ గౌడ్. నారాయణ గౌడ్. బీసీ వెల్ఫేర్ అధికారులు గోవర్ధన్ కృష్ణ జాంగిర్, ఎక్సైజ్ అధికారులు. పోలీస్ సిబ్బంది వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ వేదభవన్ లో హనుమాన్ జయంతి వేడుకలు

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 2**

నగరంలోని 9 వ డివిజన్ కోతిరాంపూర్ బైపాస్ లో గల వేదభవనంలో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం రోజున వికాస తరంగిణి, ఆధ్యాత్మిక భక్తుల ఆద్వర్యంలో వేదభవన్ భగవత్ రామానుజాచార్యులకు వేద మంత్రోచ్చరణలతో అభిషేక పారాయణ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేదభవన్ లో శ్రీ సీతారాములకు, భగవత్ రామానుజాచార్యులకు వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ కొలగాని శ్రీనివాస్ కు వేద పండితులు మంత్రోచ్చరణలతో శాలువాతో సత్కరించి, ఆశీర్వచనం



అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ వేదభవన్‌లో హనుమాన్ జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందనీ ,ఆంజనేయ స్వామి భక్తికి, శక్తికి ధైర్యానికి నిదర్శనం. లోక కల్యాణం కోసం, కరీంనగర్ నగర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ సీతారాములను హనుమంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. నగరపాలక సంస్థ ద్వారా వేదభవన్ కు ఎలాంటి వసతి సౌకర్యాలు ఉన్న వాటిని తీర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. వేదభవన్ భక్తులు కోరక మేరకు భగవత్ రామానుజాచార్యుల విగ్రహ ఏర్పాటు కృషి చేస్తామని తెలిపారు. ప్రధాన రహదారి నుండి వేదభవన్ వరకు నగరపాలక సంస్థ ద్వారా త్వరలో సీసీ నిర్మాణం చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనసుకి ప్రశాంతతను ఇస్తాయి. వేదభవనం లాంటి పవిత్ర స్థలాల్లో ఇలాంటి పారాయణాలు నిర్వహించడం మన సంస్కృతిని కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి అద్యక్షులు గౌతంరావు, వేదభవన్ భక్తులు, వేద పండితులు, అర్చక విద్యార్థులు పాల్గొన్నారు.

# అంకుషాపూర్ గ్రామంలో గ్రామసభ ప్రజా పాలన కార్యక్రమం విజయవంతం

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 2**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి ముఖ్యమంత్రి సందేశాన్ని గ్రామ ప్రజలకు వినిపించి గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలు ఇందిరమ్మ గృహాలు రైతు భరోసా మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు సౌకర్యం 2శీశీ యూనిట్ల



ఉచిత విద్యుత్ పథకం రైతు బీమా ఇలా అనేక అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగినది అదేవిధంగా గ్రామంలోని పారిశుధ్యం తాగునీటి సమస్య విద్యుత్ దీపాలు ఉపాధి హామీ పనులపై అనేక రకాల అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది అంతేకాకుండా



ఎవరైనా నిరుపేదలు ఉంటే రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తులు, వృద్ధాప్య పెన్షన్లకు, వితంతు పెన్షన్లకు, ఒంటరి మహిళ పెన్షన్లకు అర్హులైన ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిదే కుమారస్వామి, ఉప సర్పంచ్ కడిపికొండ కొండల్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక, తోపాటు ఏఈఓ రాంప్రసాద్, జిపిఓ ప్రతాపరాజు, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశా వర్కర్ నాంపల్లి కోమల, మహిళా సంఘాల వివో పద్మ, అటవీ శాఖ అధికారి బలరాం నాయక్, అంగన్వాడి టీచర్ శారద, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మనీషా, విద్యుత్ శాఖ అధికారులు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సెల్పూరి రవీందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కు మంచి ఆదరణ: మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి

**కరపత్రం ప్రతినిధి మంథని ఏప్రిల్ 2**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో పాటిస్తాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కు మంచి ఆదరణ లభిస్తుందని మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి అన్నారు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ లోని గంగాపురి లో 4,5 వార్డు లకు సంబంధించిన ప్రజా పాలన కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మరియు అన్నిశాఖల అధికారులు పాల్గొనడంతో ప్రజలు తమకు సంబంధించిన సమస్యలను ప్రజా ప్రతినిధులకు,అధికారులకు తెలిపి దరఖాస్తులు ఇచ్చారు ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి - రమేష్,5వ వార్డు మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర - శంకర్ ,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎగోళం సమ్మయ్య గౌడ్, కామని రమేష్, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది,మెప్మ,ఆశ వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి

**కరపత్రం ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), ఏప్రిల్ 2:**



సర్దార్ సర్వాయి పాపన్న 316వ వర్ధంతి సందర్భంగా ఎన్టీపీసీ పట్టణ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక మేడిపల్లి సెంటర్ చౌరస్తాలో పాపన్న చిత్రపటానికి గురువారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బి-పవర్ హౌస్ గడ్డ హనుమాన్ జంక్షన్ వద్ద ఉన్న సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘ బాధ్యులు మాచేడి మహేందర్ గౌడ్, తిరుమల సురేందర్ గౌడ్, కట్ల కనకయ్య, కంకటి రవి గౌడ్, బుర్ర దేవేందర్ గౌడ్, భూమేష్ గౌడ్, ఆరెల్లి కుమార్ గౌడ్, రంగు దుర్గాప్రసాద్ గౌడ్, గున్నాల శ్రీధర్, కోడూరు రవి, జనార్ధన్, పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్, ఏపూరి లక్ష్మణ్ గౌడ్, హరీష్ గౌడ్, బిందె నాగభూషణం గౌడ్, రేవా అధ్యక్షులు ఆకుల రాంకిషన్, భగవతి యూత్ ప్రధాన కార్యదర్శి పైడా సాయికుమార్, కనుకుంట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవాబుల కోటలు కొల్లగొట్టిన పేదల పెన్నిధి సర్దార్ సర్వాయి పాపన్న : ఏగోళం శంకర్ గౌడ్

**కరపత్రం ప్రతినిధి మంథని ఏప్రిల్ 2**



నవాబుల కోటలు కొల్లగొట్టిన పేదల పెన్నిధి,స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని మంథని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎగోళం శంకర్ గౌడ్ అన్నారు



మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి నీ ఘనంగా జరుపుకున్నారు మంథని లో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి గణంగా నివాళులు అర్పించారు ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్ ,3వ వార్డు కౌన్సిలర్ మాచీడి రాజు గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్, మాజీ కౌన్సిలర్ కాయితీ సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మయ్య, నాయకులు వేల్పుల గట్టయ్య, అంబటి నర్సింగ్,పిల్లి సత్తయ్య, పర్ష బక్కన్న,కొత్త బాలయ్య,పూధరి సాగర్,ఆసిఫ్ ఖాన్, ఇర్ఫాన్, జావిద్, గౌడ సంఘం సభ్యులు పూదరి సమ్మయ్య, మాచీడి సత్యనారాయణ,తాటి సమ్మయ్య బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంపై నిజాలు -- అపోహాలకు చెక్

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 2**



9వ వార్డు లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంపై కొంతమంది వ్యక్తులు కావాలనే తప్పుదారి పట్టించే ప్రచారం చేస్తున్నారు. దీనిపై నిజమైన విషయాలను ప్రజలకు తెలియజేయడం అవసరం.ప్రజాపాలన కార్యక్రమం సాధారణంగా ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించాల్సి ఉన్నా, ఆ సమయంలో పాఠశాలలో తరగతులు జరుగుతున్నాయి. విద్యార్థులకు ఎలాంటి అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో పొనగంటి రాము గారు తన స్వగృహంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇది పూర్తిగా ప్రజల సౌకర్యం, విద్యార్థుల ప్రయోజనం దృష్టిలో ఉంచుకుని తీసుకున్న నిర్ణయం.ఈ కార్యక్రమంలో ఎలాంటి వ్యక్తిగత లేదా రాజకీయ ప్రయోజనం లేదు. రాము కేవలం ప్రజాపాలన పథకాల ప్రయోజనాలు, ప్రజలకు అందే లాభాలు గురించి మాత్రమే వివరించారు. ఎటువంటి పార్టీ ప్రచారం లేదా ఇతర రాజకీయ అంశాలు ప్రస్తావించలేదు.అదేవిధంగా, జమ్మికుంటలో ఇతర కాంగ్రెస్ నాయకులు కూడా ప్రజల సౌకర్యార్థం ఇలాంటి కార్యక్రమాలను తమ ఇళ్ల వద్ద నిర్వహించిన సందర్భాలు ఉన్నాయి. అయినప్పటికీ, కేవలం పొనగంటి రాము ని లక్ష్యంగా చేసుకుని కొందరు అనవసరంగా విమర్శలు చేయడం సరైంది కాదు.

ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా, పారదర్శకంగా పనిచేస్తున్న నాయకుడు పొనగంటి రాము ఎల్లప్పుడూ ప్రజల మధ్యే ఉంటారు. అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ప్రజలకు విన్నవించారు

కరపత్రం తెలుగు దిన పత్రిక
శుక్రవారం ఏప్రిల్ 3, 2026

# ఘనంగా మాచీడి రాజు గౌడ్ జన్మదిన వేడుకలు



**కరపత్రం ప్రతినిధి మంథని ఏప్రిల్ 3**
మంథని లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 3 వ వార్డు కౌన్సిలర్ మాచీడి రాజు గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తల మధ్య రాజు గౌడ్ కేక్ కట్ చేశారు అనంతరం సన్మానం చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ బడ్జెట్ 34 కోట్ల 70 లక్షలు.. పాలకవర్గం ఆమోదం..

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట : ఏప్రిల్ 2**



జమ్మికుంట మున్సిపల్ బడ్జెట్ సమావేశం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టిన 34 కోట్ల 70 లక్షల బడ్జెట్ ను పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇందులో 2026- 27 ఆర్థిక సంవత్సరం క్యాపిటల్ గ్రాండ్ 24 కోట్ల 69 లక్షలు , 2026-27 ఆర్థిక సంవత్సరం జనరల్ ఫండ్ ఆదాయము 9 కోట్ల 64 లక్షలు, మున్సిపల్ కార్మికుల, ఉద్యోగుల జీతాలు ఆదాయ, వ్యయాలు వంటి పలు అంశాలను పొందుపరచగా పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, రాజ్ కుమార్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్ లతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పలువురు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో అధికారికంగా నిర్వహించిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 2**



చరిత్ర పుటల్లో నిలిచిపోయిన బహుజన వీరుడు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ లో గురువారం రోజు సర్ధార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని కలెక్టరేట్ లో అధికారికంగా నిర్వహించిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాపన్న, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం కోసం సర్వాయి పాపన్న చేసిన సేవలను స్మరించుకున్నారు. మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన ధైర్యసాహసాలు నేటి తరానికి ఆదర్శమని మేయర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి పొన్నం శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు దులం అంజయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి జాగిరి సాగర్, గౌడ నేతలు ఈశ్వర్ గౌడ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపాలిటీలో వార్డు సభలు..

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట :ఏప్రిల్ 2**






తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డులలో వార్డు సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మొదటగా ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించి, తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతం ఆలపించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్రూం, గృహజ్యోతి, చేయుత పెన్షన్స్, గ్యాస్ సిలెండర్ సబ్సీడి, తడి - పొడి చెత్త వేరు చేయడం, పరిసరాల పరి శుభ్రత ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పించడం, ఇంటి పన్ను, నల్లా పన్ను, ట్రేడ్ లైసెన్స్ సకాలములో చెల్లించడం, మంచినీటిని వృదా చేయకుండా చూడడం, వన మహోత్సవము పాటు ఇతర అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. వార్డులలో మున్సిపల్ కౌన్సిలర్లు అవసరమగు చోట ప్రజలు రోడ్లు, డ్రైనేజ్ వంటి సమస్యలపై వినతి పత్రాలను ప్రజాప్రతినిధులకు, అధికారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్స్, మెప్మా సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. భాస్కర్ మడేకర్ చారిటబుల్ కంటి ఆసుపత్రికి కొత్త ట్రస్ట్ బోర్డు నియామకం

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 2**
కరీంనగర్ రేకుర్తి ప్రాంతంలో సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మడేకర్ చారిటబుల్ కంటి ఆసుపత్రికి నూతన ట్రస్ట్ బోర్డు సభ్యులను నియమించారు. చైర్మన్ ప్రకాష్ హోల్లా, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ట్రెజరర్ బొమ్మ పవన్ కుమార్, ఉపాధ్యక్షుడు చిదుర సురేష్,కార్యవర్గ సభ్యులు కొండ వేణు మూర్తి,డా. టి. మురళీధర్ రావు నియమించబడ్డారు. ఈ సందర్భంగా నూతన ట్రస్ట్ బోర్డు సభ్యులు



చైర్మన్ ప్రకాష్ హోల్లా

మాట్లాడుతూ, సమాజంలోని పేద , అవసరమైన వర్గాలకు నాణ్యమైన,



సెక్రటరీ ఇంజనీర్ కోల అన్నా రెడ్డి

తక్కువ ఖర్చుతో కంటి వైద్య సేవలను అందించడంలో మరింత కృషి చేస్తామని తెలిపారు. ఆసుపత్రి ద్వారా మరిన్ని ఉచిత కంటి పరీక్షా శిబిరాలు నిర్వహించడం, గ్రామీణ ప్రాంతాల్లో సేవలను విస్తరించడం , కంటి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ సీనియర్ సభ్యులు నూతన ట్రస్ట్ బోర్డు సభ్యులకు అభినందనలు తెలియజేసి, వారి నాయకత్వంలో మరింత సేవా కార్యక్రమాలు విజయవంతం అవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# జమ్మికుంటలో సత్యసాయి సేవా సమితి చలివేంద్రం ప్రారంభం

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 2**
ఇభగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతాబ్ది మహోత్సవాలను పురస్కరించుకొని, “మానవసేవయే మాధవసేవ” అనే మహోన్నత సందేశాన్ని కార్యరూపంలో చూపిస్తూ జమ్మికుంట పట్టణంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం సేవా కార్యక్రమం ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. తీవ్రమైన ఎండల మధ్య దాహంతో అలమటించే బాటసారులకు ఈ చలివేంద్రం ఓ వరంలా మారింది.
సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ మాట్లాడుతూ, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సుమారు 60 రోజుల పాటు నిరంతరంగా చలివేంద్రం సేవలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు, కార్మికులు, విద్యార్థులు తదితరులకు చల్లటి మినరల్ వాటర్‌ను ఉచితంగా అందజేస్తున్నట్లు



తెలిపారు.
ఇంకా సేవలను విస్తరించే భాగంగా వారానికి రెండు రోజుల పాటు పోషకాహారమైన రాగి జావా మరియు శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే మజ్జిగను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా, సేవా భావాన్ని మరింత బలపరచడం లక్ష్యమని తెలిపారు.
ఈ చలివేంద్రాన్ని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ దిలీప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సత్యసాయి సేవా సమితి చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని



కొనియాడారు. ఎండల వేడిలో ప్రజలకు ఉపశమనం కలిగించే ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరికీ ఉపయోగపడుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో సమితి పెద్దలు డాక్టర్ సత్యం సావిత్రి, చందా విశ్వనాథం, గన్ను ఉపేందర్, గౌరీశెట్టి సత్యనారాయణతో పాటు సేవాదళ్ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా సేవాదళ్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నీటి పంపిణీ నిర్వహించడం విశేషం.

# బాల్య మిత్రుల సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

- **సేవా కార్యక్రమాల్లో ఆదర్శంగా నిలుస్తున్న 1983-84 బ్యాచ్ మిత్రులు**

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట ఏప్రిల్ 2**
జమ్మికుంట పరిసర ప్రాంతమైన ఇల్లందకుంటలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బాల్య మిత్రుల సేవా సమితి ఆధ్వర్యంలో వేసవి దాహాన్ని తీర్చే చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ క్రాంతికుమార్ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించి, సమితి సభ్యుల సేవా తత్వాన్ని అభినందించారు.
వేసవి కాలంలో భక్తులు, ప్రయాణికులు, గ్రామ ప్రజలు ఎదుర్కొనే నీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి అవసరమైన సమయంలో ముందుకు వచ్చి సేవ



చేయడం గొప్ప విషయం అని కొనియాడారు. బాల్య మిత్రుల సేవా సమితి సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, 1983-84 విద్యాసంవత్సరానికి చెందిన జమ్మికుంట జెడ్పి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు అందరూ కలసి 26-12-2016న ఈ సమితిని స్థాపించారు. అప్పటి నుండి మిత్రబంధాన్ని సేవా బంధంగా మార్చుకుని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నారు. ప్రత్యేకంగా కరోనా మహమ్మారి సమయంలో ఈ సమితి సభ్యులు చూపిన సేవా స్ఫూర్తి విశేషంగా నిలిచింది. 41 రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం అల్పాహారం పంపిణీ చేయడం, మాస్కులు, సానిటైజర్లు ఉచితంగా అందించడం ద్వారా అనేక మందికి అండగా నిలిచారు. ఆ కష్టకాలంలో వారి సేవలు ప్రజల మన్ననలు పొందాయి. అదే సేవా స్ఫూర్తితో గత తొమ్మిది సంవత్సరాలుగా నిరంతరం ఇల్లంతకుంటలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ, దాహార్తిని తీర్చడమే కాకుండా సమాజానికి తమ బాధ్యతను చాటుతున్నారు. ప్రతి సంవత్సరం మిత్రుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మునుముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి, సమాజానికి మరింతగా సేవ చేయాలని సమితి సభ్యులు సంకల్పించారు. ఈ కార్యక్రమంలో రేపెల్లి సంపత్ కుమార్, గుండా సురేందర్, ముకిరాల సంపత్ రావు, హనుమాన్ల కొమురయ్య, మట్టేపల్లి ప్రకాష్, మట్ట వాసుదేవ రెడ్డి, కళ్యాణం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ప్రమాదంలో డ్రైవర్ దుర్మరణం

- **కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్**

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 2**



హుజూరాబాద్ మండల పరిధిలోని పోతిరెడ్డి పేట గ్రామానికి చెందిన ఓ ఆటో డ్రైవర్ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి ఆకస్మికంగా ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో శోకసంద్రం నెలకొంది.
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తెలుకుంట్ల మానస భర్త తెలుకుంట్ల శ్రీనివాస్ (37), వడ్రంగి కులానికి చెందినవారు. ఆయన ఆటో నడుపుకుంటూ తన కుటుంబాన్ని పోషించేవారు. రోజువారీ కూలీలను తరలిస్తూ జీవనోపాధి సాగించేవారు. గురువారం (02-



04-2026) మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో శ్రీనివాస్ తన ఇంటి నుండి ఆటోతో బయలుదేరి, వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి వెళ్లి అక్కడి కూలి కార్మికులను తన ఆటోలో ఎక్కించుకుని ఇల్లంతకుంట గ్రామంలో దింపారు. అనంతరం తిరుగు ప్రయాణంలో పెద్దంపల్లి గ్రామ శివారులోని ఒక ప్రమాదకర మూలమలుపు వద్ద ఆయన నడుపుతున్న ఆటో అకస్మాత్తుగా అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ఘటనలో ఆటో శ్రీనివాస్‌పై పడిపోవడంతో ఆయన తలకు తీవ్రమైన గాయం కావడంతో పాటు ఛాతిపై బలమైన ఒత్తిడి ఏర్పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే స్థానికులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టినప్పటికీ, అప్పటికే శ్రీనివాస్ ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. మృతుడి భార్య తెలుకుంట్ల మానస పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై విచారణ కొనసాగుతోంది. శ్రీనివాస్ మృతి పట్ల స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తిని కోల్పోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సమస్యలు తెలుసుకోవడమే గ్రామసభల లక్ష్యం

**2047 విజన్‌తో రాష్ట్రాన్ని ముందుకెళుతున్న సిఎం తుమ్మలూరు గ్రామసభలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు విజయవంతంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు రంగారెడ్డి జిల్లా మాహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ 2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే గ్రామసభ ముఖ్య ఉద్దేశం అని సి.ఎస్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని సి.ఎస్ అన్నారు. కళ్యాణ్ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.